# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY


కామారెడ్డి | సోమవారం, ఆగస్టు 26, 2024 | పేజీలు: 08

సంపుటి: 3 సంచిక: 8 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## కేంద్ర ప్రభుత్వోద్యోగులకు

# పెన్షన్ గ్యారంటీ



- వేతనంలో 50 శాతం వచ్చేలా కొత్తగా యూపీఎస్
- కనీసం పాతికేళ్ల సర్వీసుంటే వర్తింపు మిగిలిన వారికి సర్వీసును బట్టి..
- ఎన్పీఎస్లోని 23 లక్షల మందికి ప్రయోజనం కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

దిల్లీ: కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. భాగస్వామ్య పెన్షన్ పథకం (సీపీఎస్) స్థానంలో కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) అమలు చేయాలని నిర్ణయించింది. దీనివల్ల కనీసం 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు వేతనంలో 50 శాతం పెన్షన్ రానుంది. మిగిలిన వారికి సర్వీసును బట్టి పెన్షన్ వర్తిస్తుంది. కనీస పెన్షన్ రావాలంటే 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలి. భాగస్వామ్య పెన్షన్ పథకంలో భాగంగా నేషనల్ పెన్షన్ సిస్టంలో (ఎన్పీఎస్) చేరిన 28 లక్షల మంది ఉద్యోగులకు ఈ కొత్త పథకం వర్తించనుంది. 2004 ఏప్రిల్ 1 తర్వాత సర్వీసులో చేరిన ఉద్యోగులకు ప్రస్తుతం ఎన్పీఎస్ వర్తిస్తోంది. వీరందరూ యూపీఎస్ పరిధిలోకి రానున్నారు. ప్రస్తుతం ఎన్ ఎస్ ఉద్యోగి జమచేసే చందా ఆధారంగా పెన్షన్ వస్తోంది.

## ఏపీలో రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న మూడురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండి వెల్లడించింది. అల్పపీడన ప్రభావం వల్ల కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు పడనున్నాయని ఐఎండి తెలిపింది. సముద్ర తీరం వెంబడి 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఈ క్రమంలో అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, కర్నూలు, విజయనగరం, బాపట్ల జిల్లాలకు ఐఎండి ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది.

## పేద, మధ్యతరగతి వర్గాలకు భూమి ఎందుకు దక్కడం లేదు?

- సరళీకృత విధానాలతో చేజారుతున్న పేదోడి భూములు!
- పెట్టుబడుల పేరుతో బాడా కంపెనీలకు కట్టబెడుతున్న పాలకులు
- అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని ఎత్తి వేసిన గత ప్రభుత్వాలు
- కంపెనీల పేరుతో ఎన్ని ఎకరాలైనా కొనుగోలు చేసే అవకాశం
- హైదరాబాద్ చుట్టూ భారీగా వెలుస్తున్న వెంచర్లు
- ఎకరాల్లో భూములు అమ్ముకుని.. గజాలకు పరిమితమవుతున్న రైతులు



భూమి ఒకసెంటిమెంట్ . ప్రతి ఒక్కరు గుంటెడు జాగైనా తమకు ఉండాలని కోరుకుంటారు. భూమిని తల్లిగా, ఆత్మగౌరవ సూచకంగా భారతీయులు భావిస్తారు. అందుకే ఎన్ని కష్టాలు వచ్చినా తమ భూమిని అమ్ముకోవడానికి సిద్ధపడరు. పైగా ఏ మాత్రం ఆదాయం వచ్చినా సెంటు భూమైనా కొనుక్కోవాలని చూస్తారు. పట్టణాల్లో అయితే సొంత ఇంటి కోసం గజం జాగా అయినా కావాలని కోరుకుంటారు.

## ఒత్తిడికి తలొగ్గేదే లేదు

### అక్రమ నిర్మాణాలు ఎవరు కట్టినా కూల్చేస్తాం



హైదరాబాద్ : భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చెరువుల్లోని అక్రమ నిర్మాణాలు ఎవరూ కట్టినా కూల్చేస్తాం అని వ్యాఖ్యానించారు. ఈ కూల్చివేతలపై తమపై ఎలాంటి ఒత్తిళ్లు ఎదురైనా వాటికి తలొగ్గేది లేదని.. అక్రమ కట్టడాలను కూల్చేస్తామని అనఆనరు. రేవంత్‌రెడ్డి ఆదివారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'హైదరాబాద్ లేక్ సిటీ. గండిపేట, ఉస్మాన్ సాగర్.. హైదరాబాద్ దాహార్తిని తీర్చుతున్నాయి. కొందరు ధనవంతులు చెరువుల పక్కనే ఫాంహౌస్‌లు కట్టుకున్నారు. డ్రైనేజీలను చెరువుల్లో కలుపుతున్నారు. ఆ ఫాం హౌస్‌ల నాలాలు గండిపేటలో కలిపారు. హైదరాబాద్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. చెన్నై, ఉత్తరాఖండ్, వయనాడ్‌లో ఏం జరిగిందో అందరూ చూశారు.

## పాకిస్థాన్ జట్టుకు అవమానం...

- సరికొత్త చరిత్ర లిఖించిన బంగ్లాదేశ్
- రావల్పిండి టెస్టులో విజయం సాధించిన బంగ్లాదేశ్
- పాక్‌పై బంగ్లాకు తొలి టెస్ట్ విజయం
- 191 పరుగుల భారీ స్కోరుతో విజయంలో కీలక పాత్ర పోషించిన ముష్ఫికర్ రహీమ్



## శ్రీవారి బ్రహ్మోత్సవాల కోసం ఘనంగా ఏర్పాట్లు..



- భక్తుల కోసం కొత్తగా..
- టీటీడీ కీలక నిర్ణయం
- బ్రహ్మోత్సవాల సందర్భంగా 8 ప్రథమ చికిత్సా కేంద్రాలు

## స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులతో పవన్ భేటీ..

- స్పేస్ పార్క్ ఏర్పాటుపై చర్చ
- అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలంటే రాష్ట్రంలో స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలని స్పేస్ కిడ్జ్ ఇండియా వ్యవస్థాపకురాలు, సీఈవో కేశన్ కోరారు.
- అంతరిక్ష పరిశోధన ఫలాలను సక్రమంగా వినియోగించుకుంటే దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు.
- అనంతరం సెర్గి కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన రష్యన్ వంటకాలను ఆయనకు రుచి చూపించారు

ఏపీలో స్పేస్ పార్క్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారు. ఇదే విషయమై స్పేస్ కిడ్జ్ ఇండియా ప్రతినిదులతో పవన్ కళ్యాణ్ చర్చించారు.

# రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25: గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలను వెంటనేచెల్లించాలి.గ్రామపంచాయతీల్లో మల్టీ పర్పస్ విధానంను రద్దుచేయాలి.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ డిమాండ్.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామారెడ్డి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,పరిష్కరించకపోతే భవిష్యత్తులో కార్మిక వర్గం పెద్దఎత్తున ఆందోళనకు పూనుకుంటామని ఆయన హేచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా అలాగే కామారెడ్డి జిల్లా వ్యాపితంగా గత అనేక నెలలుగా జీతాలు రాక గ్రామపంచాయతీ కార్మికులు అవస్థలు పడుతున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడం శోచనియమం అన్నారు. మంత్రులు ,ఎమ్మెల్యేలు లక్షల్లో ప్రతినెల జీతాలు తీసుకుంటూ గ్రామపంచాయతీ కార్మికులకు ఆకలితో అల్మడింపజేయడం తగదన్నారు. వెంటనే జిల్లా అధికారులు ప్రభుత్వ అధినేతలు చర్యలు తీసుకొని పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో 60 జి వో అమలు చేస్తూ గ్రామపంచాయతీకి వర్తింపచేయకపోవడం కార్మికుల శ్రమని పరోక్షంగా దోచుకోవడం అని ఎద్దేవా చేసారు. 60 జీవో అమలు చేసి పిఆర్సి వర్తింపచేయాలని కోరారు. 12,769 గ్రామపంచాయతీలో సుమారు 60 వేల మంది పనిచేస్తున్న పీఎఫ్ వర్తింప చేయకపోవడం వల్ల ఈడీఎల్ అమలు కావట్లేదు, రిటర్మెంట్ అయిన తర్వాత పెన్షన్ కూడా వర్తించకపోవడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకపోతే కార్మికలోకం సమ్మెకు సహితం దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు రమేష్ మాట్లాడుతూ: జిపి వర్కర్లకు ఈఎస్ఐ,ఓ గ్రాటియుటి చట్టాల్ని, ప్రతి కార్మిక 5 లక్షలు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో అనేక మంది చనిపోయిన కుటుంబాలను జిల్లా, రాష్ట్ర అధికారులు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో వీధిన వడ్డాయి అని అన్నారు.కార్మికులకు శానిటేషన్ వస్తువులు, దుస్తులు ప్రతినెల రెగ్యులర్ గా ఇవ్వాలని స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో అవి కూడా సకాలంలో అందించని అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్ ఎ ఐపీకెఎస్ బి. కిషోర్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు జి. సురేష్, సిపిఐ(ఎమ్మెల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ నాయకులు ఎ ఐపీకెఎస్ జిల్లా నాయకులు యస్. కిషోర్, మండల నాయకులు కె. గోపాల్, శ్రీధర్, రాజేందర్, గంగరాజు, శివరాజు, రాకేష్,పాటి రాజాం, , లక్ష్మణ్, బాల్ రాజవ్వ, రాజమణి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలనుకుల్చి వెయ్యండి

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25: కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడిన గీరెడ్డి మహేందర్ రెడ్డి హైడ్రాద్వారాహైదరాబాద్ చెరువులో అక్రమ నిర్మాణం కట్టడాలు ప్రభుత భూములఉన్నదాన్ని హైడ్రా ద్వారా గుర్తించడంజరిగింది.కూల్చివేయడం జరుగుతుంది.గత వారంరోజుల నుండి హైదరాబాదులో అక్రమ నిర్మాలను కూల్చడం జరుగుతుంది అందులో భాగంగా ఎన్ కన్వెన్షన్ ప్రముఖ సినీహీరో నటుడు అక్కినేని నాగార్జునఎన్ కన్వెన్షన్ కూల్చివేయడం జరిగింది. చాలామంది గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి వారి కూతురు వివాహం అందులో చేయడం జరిగిందని చెప్పడం జరుగుతుంది. 2015లో తన కూతురు వివాహం చేయడం జరిగింది. 2016లో అసెంబ్లీలో ఎన్ కన్వెన్షన్ గురించి మాట్లాడటం జరిగింది ఆ కబ్జా భూమిని తెలవనప్పుడు తన కూతురు వివాహం చేయడం జరిగింది.ఒకవేళ కబ్జాబ్ భూమి తెలిసి ఉంటే తన కూతురు వివాహం అందులో చేయకుంటుండే కానీ



కూతురు వివాహానికి ఎన్ కన్వెన్షన్ కూల్చడానికి ఏ సంబంధం లేదు. గత ప్రభుత్వాలు తీసుకొని గట్టి నిర్ణయాలు తీసుకోవడం కొందరికి నచ్చడం లేదు.ముఖ్యంగా టిఆర్ఎస్ నాయకులకు మింగుడు పడడం లేదు ఎందుకంటే గత పది సంవత్సరాల నుండి ప్రతి ఒక్క లీడర్ కబ్జా నాలా కబ్జాలు చేయడం జరిగింది. ప్రభుత్వ భూములు కబ్జాలు చేయడం జరిగింది. గ్రామాల నుండి హైదరాబాద్ దాకా వాళ్ళ కార్యకర్తలు వల్ల లీడర్ ప్రతి ఒక్కరు చేయడం జరిగింది. హైదరాబాద్ ద్వారా కూల్చివేస్తుంటే వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.ఎవరి కట్టడమైన కూల్చివేయడం జరుగుతుంది కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, కమ్యూనిస్టు, పార్టీలు ఎవరినైనా కూర్చోడంజరుగుతుంది. పెద్ద ఐఏఎస్ ఆఫీసర్ అయినా కూల్చడం జరుగుతుంది.పోలీస్ అధికారులు అయినా కూల్చడం జరుగుతుంది.ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల ఆస్తులు కబాడీ కాపాడుట ప్రభుత్వం కర్తవ్యం గీరెడ్డి మహేందర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, పత్రిక ప్రకటనలు తెలపడం జరిగింది.

# విధుల్లో నిర్లక్ష్యం వహించిన డిపిఓ, డిఎల్పిఓపై కమిషనర్ కు ఫిర్యాదు




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 25 : చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 2016, 17 సంవత్సరంలో గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలపై సంవత్సరం నుంచి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డిపిఓ కు గ్రామస్తులు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించగా స్పందించిన అధికారులు గ్రామపంచాయతీకి ఇద్దరు డిఎల్పిఓ లు వచ్చి విచారణ చేపట్టి తొమ్మిది నెలలు గడిచినా పంచాయతీ కార్యదర్శులకు కనీసం ఎటువంటి నోటీసు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమస్యను పక్క తోవ పట్టిస్తున్న అధికారులపై క్రమశిక్షణ పరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి పంచాయతీరాజ్ కమిషనర్ అనితారామచంద్రన్ కు వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ సిద్దిపేట డిపిఓ, సిద్దిపేట డిఎల్పిఓ లపై చట్టపరమైన చర్యలు తీసుకుని సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు.

## మాన్ కి బాత్ కార్యక్రమంలో పాలుగోన్నా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 26 ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సెంటర్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేష్ పటేల్ఈరోజు మాన్ కి బాత్ కార్యక్రమం లో పాలుగోన్నారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి అన్న ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్ పటేల్ మరియు ఐటి స్టేట్ కో కన్వీనర్ శ్రీకాంత్ అన్న పూడూరు మండల అధ్యక్షులు రాఘవేంద్ర అన్న మండల ఉపాధ్యక్షులు శ్రీశైలం బీజేవైఎం మండల అధ్యక్షులు పాండు సుభాన్ జంగన్నగారు ఈ కార్యక్రమంలో

# వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అల్లాడి శ్రీనివాస్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,25 : కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అల్లాడి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అల్లాడి శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులకు కృతజ్ఞతలు తెలిపారు. తన వంతు భాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

# రిటైర్డ్ ఎంఈఓ కుటుంబానికి పరామర్శ



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 25: మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన తుంగ రామస్వామి గౌడ్ (రిటైర్డ్ ఎంఈఓ) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే... విషయం తెలుసుకున్న చేర్యాల పట్టణ కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు శేరి బాల నారాయణ గుప్త, విశ్వహింధూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు తడక లక్ష్మణ్ గుప్త , విశ్వహింధూ పరిషత్ మండల కార్యదర్శి అయిత సంపత్ కుమార్ గుప్తలతో పాటు ముదిరాజ్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని రాజు,జర్నలిస్ట్ గణేష్ తివారి లు ఆదివారం రామస్వామి పెద్ద కుమారుడు సినియర్ జర్నలిస్ట్ తుంగ పవన్ గౌడ్ మరియు అయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నిజాంపేట: రోడ్డు ప్రమాదంలో కంగ్టి వాసి మృతి



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం న్యూస్ (ప్రతినిధి ఆగస్టు25) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందాడు. ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోగా బైక్ అదుపుతప్పడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు కంగ్టి మండలం భీమ్రా గ్రామానికి చెందిన సునీల్ గా గుర్తించారు. వెంటనే స్థానికులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు చెప్పారు.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతిని 25: మరుపల్లి మండలం లో అమేకవనంపల్లిలో శివాజీ విగ్రహ ఆవిష్కరణ పాల్గొన్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల లక్ష్మణ్ కార్యకర్తలు తరుణ్ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మోపతయ్య




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 25): గత వారం రోజుల క్రితం డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విదేశీ పర్యటనకు వెళ్లి ఆదివారం తిరిగి స్వదేశానికి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ టిమోపతయ్య ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు స్వాగతం పలుకుతూ శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు.

అచ్చంపేట నియోజకవర్గానికి వస్తున్న డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గన్ని పర్యాటక కేంద్రంగా మార్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ వంశీకృష్ణకు స్వాగతం పలికిన వారిలో నాయకులు నిరంజన్ ముదిరాజ్, దేవా, సుదర్శన్, బాలయ్య ఉన్నారు.

# రేవంత్ పాలన ప్రజా ప్రభుత్వ పాలన

**– సర్వేలో 72% ప్రజల సంతృప్తి**

**– అంకన్నగారి నాగరాజ్ గౌడ్**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా/బీబీపేట్, ఆగస్టు25 తెలంగాణాలో గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం పట్టించుకోని ప్రజా సమస్యలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు పరిష్కరిస్తుందని కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదారాబాద్ లో చెరువులను కబ్జా చేసి నిర్మించిన భవనాలను హైడ్రా ద్వారా ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కూల్చేస్తున్నారన్నారు. యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూన్నారనీ, నాణ్యత లేని ఆహారం తయారు చేస్తున్న హొటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేస్తూ హొటళ్లలో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణాలో అవినీతి అధికారుల పట్ల ఏసీబీ దూకుడు పెంచిందని అన్నారు. అన్ని శాఖల్లో అవినీతి అధికారుల్లో గుబులు మొదలయిందన్నారు. తెలంగాణలోని 72 శాతం మంది ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన పనితీరుపై సంతృప్తిగా ఉన్నారని 'పల్స్ ఆఫ్ పీపుల్' అనే సంస్థ 'పల్స్ ఆఫ్ పీపుల్ ఇన్ తెలంగాణ' పేరుతో నిర్వహించిన సర్వేలో వెల్లడైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, ప్రజా ప్రభుత్వం పని తీరుకు ఈ సర్వే నిదర్శనమని ఆయన అన్నారు. ఈమధ్యే తెలంగాణ లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో 'పల్స్ ఆఫ్ పిపుల్" సంస్థ నిర్వహించిన సర్వేలో ఉద్యోగులు, వ్యాపార వర్గాలు, శ్రామిక వర్గాలు, విద్యార్థులు, పురుషులు, మహిళలు పాల్గొన్నారని ఎనిమిది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు అంచనాలకు మించి సంతృప్తి ఇచ్చిందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి పాలన పట్ల తెలంగాణ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రజా ప్రభుత్వంలో తన వంతు పాత్ర పోషిస్తూ తగు సలహాలు ఇస్తున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# హైడ్రా పేరుతో కాంగ్రెస్ హై డ్రామా

**– ఎమ్మెల్యే పల్లా కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు**

**– మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 25: హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి హై డ్రామా చేస్తున్నారని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి మండిపడ్డారు. జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరులతో చంటి మాట్లాడుతూ. గత కొన్ని నెలలుగా జనగామ నియోజకవర్గంలోని ప్రజలకు తమ నీలిమ హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు అందిస్తూ, అలానే అనురాగ్ యూనివర్సిటీలో ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది విద్యార్థులకు ఫీజులు తగ్గిస్తూ ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని చంటి ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో అనురాగ్ యూనివర్సిటీ అక్రమ కట్టడాలు జరిగాయని ఎమ్మెల్యే పల్లా కు నోటీసులు పంపించడం సిగ్గుమాలిన చర్య అని చంటి అన్నారు. ప్రజా కోర్టులో పల్లా కు వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకనే పల్లా పై హైడ్రా పేరుతో అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని ప్రశ్నించారు. నిత్యం ఏదో ఒక సంచలనం చేయడమే రేవంత్‌రెడ్డి పని అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతల అక్రమ కట్టడాలను కూల్చివేయగలరా..? అని ప్రశ్నించారు. సెలబ్రిటీల నిర్మాణాలు కూల్చివేసి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. రుణమాఫీ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే హైడ్రాతో హైప్ ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కబ్జా అయిన భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని చంటి డిమాండ్ చేశారు.

# హిందువులపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 25): హిందువులపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదని నాగర్ కర్నూల్ జిల్లా విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ఉపాధ్యక్షులు పి. వెంకటేశ్వర శర్మ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ బంధువులు అందరూ ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని, ఆలస్యం చేస్తే మరెన్నో దారుణాలు చూడాల్సి వస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో బంగ్లాదేశ్లో హిందువులకు సంబంధించినటువంటి వ్యాపారస్తులపై దాడులను, మహిళలపై జరిగినటువంటి అత్యాచారాలను గుర్తు చేశారు. కుల మతాలకు, పార్టీలకతీతంగా ఏకమై హిందువులపై దాడులు జరగకుండా ప్రతిఘటించాలని సూచించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ అచ్చంపేట ప్రఖండ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మంత్రాల వేణుగోపాల్, కార్యదర్శిగా కమలేకర్ నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులుగా కోట భాస్కర్, పాపిశెట్టి శ్రీనివాసులు, అనురాధ, సునీత బాయి, మాతృ శక్తి విభాగ్ ప్రముఖ్ హేమలత, సహాయ కార్యదర్శులుగా శకుంతల, పాండురంగం, మహేష్ చారి, కోశాధ్యక్షులుగా కందే బాలరాజ్, ఉప కోశాధికారిగా సిద్ధంశెట్టి కర్ణ స్వామి, బజరంగదళ్ ప్రముఖ్ శివచంద్రను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకరయ్య, వీరబొమ్మ లక్ష్మీనరసింహ, ప్రమోద్ ప్రసాద్ సింగ్, కేతేపల్లి వెంకటేష్, బంధం శ్రీను, సాయి లీల, పెద్ది మురళి, కొత్త విజయ్ కుమార్ k శ్రీనివాస్, L సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచాలి.

**– ప్రతి పల్లెకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలి సిపిఎం పార్టీ డిమాండ్.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 25): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట భారత కమ్యూనిస్టు పార్టీమార్క్సిస్టుసిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ డిమాండ్ చేస్తూ ఆదివారం అచ్చంపేట ఆర్టీసీ బస్టాండులో జెండాలు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్రీ బస్సు సౌకర్యం సోనియా గాంధీ పుట్టినరోజు నవంబర్ 9 వ తారీఖు నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఫ్రీ బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించినారని,ఫ్రీ బస్సు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని డిపోలలో సరిపోయినన్ని బస్సులు లేక మహిళలు,పురుషులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, బస్సులలో ప్రయాణికుల సంఖ్య పెరిగిపోయి అందరూ నిలబడి పోవాల్సినటువంటి పరిస్థితి దాపురించింది అని అన్నారు. కానీ డిపోలో ఉన్న 70.80. బస్సులు సరిపోవడం లేదని, ఏ బస్టాండులో చూసినా ప్రజలు బస్టాండు ఆవరణలో కిటకిటలాడుతున్న సందర్భాన్ని దృశ్యాన్ని ప్రజలందరూ వేచి చూస్తున్నారని కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజల యొక్క అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి డిపోలో బస్సుల సంఖ్యను పెంచాలని సిపిఎం పార్టీగా కోరుతుందని ఒకవేళ ప్రభుత్వము బస్సుల సంఖ్యను పెంచకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్సు భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకురాలు ఏ. నిర్మల, కే. రజిత,సైదమ్మ, పార్వతమ్మ, శివ లీల,నరస్వతి, ప్రయాణికులు పర్వతాలు, రజిత, బస్టాండ్ ఆవరణలో ఉన్న ప్రయాణికులందరూ పాల్గొన్నారు.

## ఖేడ్ :రాజకీయాల్లో ఆలుపెరగని యోధుడు రాజకీయ భీష్ముడు పట్లోళ్ల కిష్టారెడ్డి 9 వర్ధంతి సభ

**– ఎంపీ సురేష్ శెట్కర్, శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి,జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్**



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం న్యూస్ ప్రతినిధి (ఆగస్టు25): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం:రాజకీయాల్లో ఆలుపెరగని యోధుడు రాజకీయ భీష్ముడు కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయం అని ఎంపీ సురేష్ శెట్కర్ అన్నారు. ఆదివారం కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే పట్లోల కిష్టారెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ మండలం పంచగామలో సమాధి వద్ద శ్రద్ధాంజలి కడించారు. నారాయణఖేడ్ స్థానిక మా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సాధారణ కార్యకర్తల నుంచి రాజకీయాలు ప్రారంభించి సర్పంచ్ పదవి నుంచి మొదలుకొని ఎమ్మెల్యేగా ఎన్నికైన వారు కిష్టారెడ్డి అని అన్నారు. 1984 లో క్రియ శీలక రాజకీయాల్లో చేరిన ఆయన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారన్నారు. 1970 లో పంచగమా గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై 1982 వరకు కొనసాగారు అన్నారు. 1989, 1999, 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా తిరుగులేని నాయకునిగా గెలుపొందారన్నారు. 1989 టీటీడీ బోర్డు సభ్యులుగా, 2009, 2014 పబ్లిక్ అకౌంట్ కమిటీ(పీఏసీ) చైర్మన్ కూడా పనిచేశారన్నారు. పదవులు శాశ్వతం కాదు.. పదవిలో ఉన్నప్పుడు చేసిన పనులే శాశ్వతమని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. నేడు నారాయణఖేడ్ మాజి ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి తనతో ఉన్న మంచి బంధాన్ని గుర్తుచేశారు. ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. జహీరాబాద్ ఎంపీగా, నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా గెలిచి ఆయన కలలు నిజం చేశామన్నారు. శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి మాట్లాడుతూ. అలాగే జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు...కిష్టారెడ్డి న్యాయవాదిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు ఎనలేని సేవలు చేయడం వల్లనే ఆయన మరణించి ఎన్ని సంవత్సరాలు గడిచిన ప్రజల హృదయాల్లో ఆయన ఉన్నాడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కష్టనష్టాలు సేవలు అందించిన ఘనత కిష్ట రెడ్డి గారికి దక్కిందని తెలిపారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... నారాయణఖేడ్ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలు ఇప్పటికి కూడా ప్రజలు మర్చిపోలేదని, ఆయన చూపిన మార్గంలోని నడుస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, పట్లోల సుధాకర్ రెడ్డి, మాజీ ప్రణాళిక సంఘం అధ్యక్షుడు నగేష్ షట్కార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్ పట్లోల విట్టల్ రెడ్డి, జడ్పిటిసిలు అంజయ్య, యాదగిరి, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, లోకేష్ రెడ్డి, జుజాల్పూర్ సుభాష్ రెడ్డి,రషీద్, శంకరయ్య స్వామి, సాగర్ శెటకర్, అడవి రెడ్డి, అలకరి సత్యనారాయణ, భోజిరెడ్డి, ఏ దామ నాగన్న, సాధుల్, వండరి నాయక్,గుండు నరేందర్, వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ పిరప్ప,సర్పంచులు, ఎంపీటీసీలు, సభ్యులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిజామాబాదు అర్బన్ పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ



తెలంగాణ కెరటం నిజాంబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25: నిజామాబాదు పట్టణానికి చేందిన భజన్న భార్య విజయ అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి విజయకి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి విజయ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు...

## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 25): నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి వెనుకబడిన తరగతుల్లో సామాజిక చైతన్యం రగిలించిన వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పును%శీ%తల మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణలో కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట పటిమను యావత్ తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. ఐలమ్మ పోరాటం ఫలితంగానే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిజాం నిరంకుశ పాలనను దహించివేసిందన్నారు. నాలుగు వేల మంది అమరుల త్యాగాలతో తెలంగాణ చరిత్ర తిరగరాసిందని, 10లక్షల ఎకరాల భూ పంపిణీకి ఆమె పోరాటమే నాంది పలికిందన్నారు. ఐలమ్మ ఆశయసాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోపతయ్య , మండల నాయకులు రజక సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రైతుబంధు రావాలి అంటే దాని విషయంలో పోరాడాలంటే భారతీయ జనతా పార్టీని స్థానిక అనగా గ్రామంలో జరిగే ప్రతి ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లయితే



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 26 కాంగ్రెస్ పార్టీది ముక్కు పిండి రైతులకు ఎలాంటి సబ్సిడీలు అయినా రైతుబంధు గాని ఎలాంటి పట్టా పాస్బుక్కులు గాని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మహిళలకు 2400 రూపాయలు ఎమ్మెల్యే ఎలక్షన్లలో వారు ఏమైతే హామీలు ఇచ్చినారో వాటిని ఇప్పించడానికి భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా రైతులకు మరియు ప్రతి ఒక్క లబ్ధిదారుని కి అండగా ఉంటుందని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ సింగారపు సురేష్ మీ అందరిని రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క రైతును వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నారు జై శ్రీరామ్ జై నరేంద్ర మోడీ జై బిజెపి

## పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,25 : కోరుట్ల పట్టణ బీజేపీ నాయకులు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ సుతారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన సందర్భంగా పట్టణంలోని మాతృ సంస్కృతి సేవా సమితి ఆవాసంలో ఆదివారం పేద విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళు పంపిణీ చేశారు.

## ఈరోజు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ మన్ కీ బాత్ 113 వ ఎపిసోడ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 26 ఈరోజు నరేంద్ర మోడీ మనకి బాత్ 113 ఎపిసోడ్ కార్యక్రమాన్ని ఢిల్లీ నుంచి చండీగఢ్ వెళ్తూ కారులో వీక్షించిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి పాల్గొనడం జరిగింది...

## జర్నలిస్టు రాజు ను పరామర్శించిన

**–మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**




దుబ్బాక:ఆగస్టు25,(తెలంగాణ కెరటం) ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ అస్క రాజుకు, వారి కుటుంబానికి అండగా ఉంటామని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. దిశ దినపత్రిక దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ అస్క రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదివారం రోజున దుబ్బాక మండలం హబ్షిపూర్ గ్రామంలోని తమ నివాసంలో రాజును పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని మన ధైర్యాన్ని కల్పించారు. రాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు






తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,25 : కోరుట్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఆదివారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలనుహోఘనంగా నిర్వహించారు. పిల్లలు బాలకృష్ణుడు, గోపికల వేషాధారణలతో ముస్తాబై వచ్చి కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు మానవ అవతారంలో జన్మమెత్తి హొ మంచి పనులు చేసి అందరికీ నచ్చేలా, అందరూ మెచ్చేలా ఆదర్శ ప్రాయంగా నిలిచాడని అన్నారు. ఈ తరం పిల్లలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత




దుబ్బాక:ఆగస్టు25,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా దుబ్బాక 108 సర్వీస్ లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న కైరంకొండ లింగం అనారోగ్య కారణాలతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.విషయం తెలుసుకొని అతని కుటుంబానికి ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఉ మ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ మరియు 108 ఉద్యోగులు ఆదివారం రోజున వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కైరంకొండ లింగం అకాల మరణం పొందడం చాలా బాధాకరమన్నారు.

## ఖేడ్ :రావి ఆకులపై చిన్ని కృష్ణుడి చిత్రాలు



తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం న్యూస్ ప్రతినిధి (ఆగస్టు25 ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ అనంతసాగర్కు చెందిన ప్రముఖ లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ ఆదివారం రావి ఆకులపై విభిన్న రూపాల్లో నంద గోపాలుడి చిత్రాలు గీసి అబ్బురపరిచారు. ఆకులపై రూపొందించిన మురళీ కృష్ణుడి చిత్రాలు సోషల్ మీడియాలో వైరలై, ఆర్టిస్టుకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈనెల 26, 27న శ్రీకృష్ణ జయంతి వేడుకలు జరగనున్న నేపథ్యంలో ముందస్తుగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఘనంగా స్వాగతం పలికిన డిసిసి ఉపాధ్యక్షులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 25): వారం రోజుల క్రితం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విదేశీ పర్యటనకు వెళ్లి ఆదివారం తిరిగి అచ్చంపేట నియోజకవర్గానికి వస్తున్న శుభ సందర్భంగా నాగర్కర్నూల్ డిసిసి ఉపాధ్యక్షులు అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విజయవంతంగా తన విదేశీ పర్యటన ముగించుకొని వస్తున్న శుభ సందర్భంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ అభినందించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు నియోజకవర్గ ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే కృషిని ప్రజలు ఎన్నటికీ మరువలేరని ప్రజలే ప్రభువులుగా భావించి పనిచేస్తున్న ఎమ్మెల్యేను అభినందించారు.

## మా లెక్కలు మేమే తేలుస్తాం.

**– సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర.**

**– మెదక్ జిల్లాలో సగర కుల జన గణన ప్రారంభం.**






తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 25: కుల జనగణన చేపట్టడానికి ప్రభుత్వాలు సుముకత చూపకపోవడం విచారకరమని, ఇక తమ లెక్కలు తామే తేలుస్తామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర స్పష్టం చేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేటలో ఆదివారం రోజు సగరకుల జనగణన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ 32 అంశాలతో కూడిన సమగ్ర సమాచారంతో సగరకుల జన గణనను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సమగ్ర కుల గణన చేపట్టాలని బీసీ సంఘాలుగా అనేక సంవత్సరాలుగా తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు నెలలలో జనగణన చేపడతామని, 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెలుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా మాట నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు.ప్రభుత్వాలు పాలకులపై తమకు నమ్మకం పోయిందని ఇక తమ కులం యొక్క జనాభా లెక్కలు సమగ్ర సమాచారంతో తామే సేకరించి ప్రభుత్వము ముందు పెట్టబోతున్నామని ఆయన ప్రకటించారు. రాబోయే కొద్ది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుల గణన పూర్తి చేసి నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ముందు నివేదిస్తామని తెలిపారు. జనగణనతోపాటు తమ కుల బాంధవులకు సభ్యత్వం ద్వారా రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగర కులస్తులు ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేసి సగరుల చైతన్యాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. అన్ని జిల్లాలలో వెంటనే సమగ్ర కుల గణన జిల్లా నాయకత్వాలు ప్రారంభించాలని సూచించారు. అక్కన్నపేట సగర సంగం అధ్యక్షుడు వగ్గు కృష్ణ సగర అధ్యక్షతన జరిగిన

ఈ సమావేశంలో రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షుడు వేముల వెంకటయ్య సగర, సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాత్రేయ సగర, రాష్ట్ర యువజన సంఘం కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర, జిల్లా అధ్యక్షులు సందిల సాయిలు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర, జిల్లా కోశాధికారి ద్యాప బాలకిషన్ సగర, రాష్ట్ర యువజన సంఘం నాయకులు వగ్గు శ్రీకాంత్ సగర, రామరపు పోచయ్య సగర, గ్రామ నాయకులు పనీకర్ సగర, రమేష్ సగర, ఎల్లం సగర, స్వామి సగర, శ్రీనివాస్ సగర, సగర యువజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ (చింటూ) సగర తో పాటు సగర మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన "కార్తీక అక్క తోబుట్టు" పాప

**– మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న కార్తీక అక్క తోబుట్టు కార్యక్రమం.**

దుబ్బాక:ఆగస్టు25,(తెలంగాణ కెరటం)**"కార్తీక అక్క తోబుట్టు" ఆడపిల్ల బరువు కాదు.ఆడపిల్ల బహుమానం.**



కార్తీక అక్క తోబుట్టు అనేది కార్తీక ఫౌండేషన్ ప్రారంభించిన ఒక గొప్ప కార్యక్రమం అన్నారు.దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో పుట్టే మొదటి ఆడబిడ్డకు 5000/- రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కార్తీక అక్క తోబుట్టు అనే కార్యక్రమం ప్రారంభించి ఇప్పటికీ సుమారు 13 నెలలు పూర్తి చేసుకుంది. ఇందులో భాగంగా పోయిన సంవత్సరం జూలై నెలలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో ఒక కుటుంబానికి ఈ బాండ్ ఇవ్వడం జరిగింది ఆ పాప ఇప్పుడు మా కళ్ళ ముందరే ఎదగడం మాకు చాలా ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు.

## తెలంగాణ కెరటం.. కథనానికి స్పందించిన దాతలు.

**– కాట్రియాల మాజీ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 25: మెదక్ జిల్లా రామాయంపేట మండలం దంతేపల్లి తండాకు చెందిన ఇద్దరు పిల్లలు తల్లి తండ్రిని కోల్పోయి అనాధలుగా మారారంటూ కథనం తెలంగాణ కెరటం తెలుగు దినపత్రికలో ప్రసారం కావడంతో స్పందించిన దాతలు పిల్లలను ఆదుకునేందుకు ముందుకు వస్తున్నారు. కాట్రియాల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా అనే వ్యాపారి 5,100రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. పిల్లలను ఆదుకునేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం, అంబెడ్కర్ విగ్రహం చుట్టూ ఉన్న గ్రిల్స్ కు ఢీ: ఖేడ్



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం న్యూస్ ప్రతినిధి (ఆగస్టు25) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని ప్రధాన రహదారిలోని అంబేడ్కర్ విగ్రహం చుట్టూ ఫెన్సింగ్ గ్రిల్స్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని స్వచ్ఛంద సేవకుడు ఎన్నారై గుర్రపు మచ్చేందర్ తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం, విగ్రహం చుట్టూ ఉన్న గ్రిల్స్ కు ఢీకొనడంతో ధ్వంసమయ్యాయి. దాంతో మచ్చేందర్ ధ్వంసమైన గ్రిల్స్ను పరిశీలించారు. ఆయన వెంట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

నారాయణ పేట ప్రతినిధి. నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్ లో (పి ఓ డబ్ల్యు) జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షత శారద వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చినటువంటి (పిఓడబ్ల్యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ కలకత్తాలోని అర్జీ కార్ ప్రభుత్వ వైద్య కళాశాలలో విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలుపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలి. అమ్మాయిపై అత్యాచారం జరిగిన హత్య చేసిన కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. సెమినార్ హాల్లో జూనియర్ వైద్యురాలి పై అత్యంత పసవీకంగా దాడి చేస్తుంటే ఆసుపత్రిలో ఉన్న వారికి తెలియకపోవడం యాజమాన్యం ఆలస్యంగా స్పందించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితి ఉన్నది. వైద్యురాలి మృతదేహం రోడ్డు పక్కన ఏమి దొరకలేదని ,ఆస్పత్రి సూపర్డెంట్ లేదా వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎందుకు స్పందించలేదు ఎందుకు నిర్లక్ష్యం వాయించారు అనే విషయం అనేక అనుమానాలకు దారి తీస్తున్న పరిస్థితి. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా వైద్యులు నిరసన తెలుపుతున్న పరిస్థితి ఉన్నప్పటికిని.కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కూడా సకలంలో స్పందించకుండా , లేటుగా స్పందించడం అంటే దేనికి నిదర్శనం ఈ దేశంలో ఆడపిల్లల పట్ల వీళ్లకున్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు.రోజుకు ఒకపక్క దేశంలో ఆడపిల్లలపై చిన్నపిల్లల ,నుంచి పండు ముసలోల దాకా అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి.హత్యలు జరుగుతూనే ఉన్నాయి.అయినా ప్రభుత్వాలు ,అధికారులు ఎందుకు స్పందించరు ఆడపిల్లల రక్షణకై అతి కఠినమైన చట్టాలను ఎందుకు తీసుకురారని అన్నారు.ఆ అమ్మాయి కుటుంబాన్ని కి న్యాయం చేయాలని 10 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ప్రగతిశీల మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి, జిల్లా నాయకులు, సునీత, చంద్రకళ మంజుల, అనిత, ఏ. లక్ష్మి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ లింగాపూర్ గ్రామంలోని చర్చ్ కాంపౌండ్ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 25: మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు సిలో చర్చ్ కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు రూపాయలు 4,00,000 /- సాంక్షన్ చేయడం జరిగింది. ఇట్టి నిర్మాణానికి సంబందించిన ప్రొసీడింగ్ లెటర్ ను చర్చ్ పెద్దలకు సిమన్ పాల్, సాల్మన్ కి గ్రామ అధ్యక్షుడు టేకుమట్ల సత్యనారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేతులమీదగా అందజేయడం జరిగింది.

# ట్రాఫిక్ సిగ్నల్స్ పై ఐదు రోజుల శిక్షణ పూర్తి

**– ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్లి**



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా ట్రాఫిక్ పోలీసులకు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఏ విధంగా విధులు నిర్వహించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్ పై ఐదు రోజులు శిక్షణ పూర్తి ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రధాన కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఎలా చూపించాలి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఎలా వాహనాలు పంపించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్స్ పెరేడ్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సిబ్బందికి ఐదు రోజులపాటు ట్రాఫిక్ సిగ్నల్స్ పై శిక్షణ ఇవ్వడం ఇవ్వడం జరిగిందని తెలిపారు.ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ అయిన వెంటనే కమ్యూనికేషన్ సెట్ ద్వారా ట్రాఫిక్ విధుల్లో ఉండే సిబ్బందికి మరియు అధికారులకు తెలియపరచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు వాహనదారులు కూడా సహకరించాలని సూచించారు.

# నాగులమ్మ దేవాలయం వద్ద పూల మొక్కలు నాటిన సీఐ.వెంకట రాజాగౌడ్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 25: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పాండ చెరువు కట్ట సమీపంలో వెలసిన నాగులమ్మ దేవాలయం నిర్వాహకులు కోటి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ నాగులమ్మ, జ్యోతిర్లింగాల ఆలయంలో మొదట దైవ దర్శనం చేసుకున్నారు.అనంతరం ఆలయ ప్రాంగణం పాండచెరువు కట్టపైన ఇరువైపులా తులసి,ఉసిరి,గన్నెర పూల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కోటి సత్యనారాయణ రావు,దామోదర్ రావులు మాట్లాడుతూ నాగులమ్మ ఆలయము వద్ద అన్ని రకాల మొక్కలు నాటి పార్కింగ్ జోన్ గా ఫ్లవర్ జోన్ గా ఒక ఆహ్లాదకరమైన పట్టణంగా తీర్చి దిద్దుతామన్నారు.జాతీయ రహదారి పక్కన పూల మొక్కలు ఏ విధంగా ఉంటాయో అదే మాదిరిగా ఈ పాండ చెరువు కట్ట ఆలయం వద్ద ఉంటాయని దాని ద్వారా వాకింగ్ కు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండి మంచి ఆక్సిజన్ అందించి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇక్కడ రకరకాల పూల మొక్కలు అనేక రకాల ఔషధ మొక్కలు నాటి వాకింగ్ కి వచ్చే వారికి ఉదయం సాయంత్రం అహ్లోదకరంగా ఉంటుందని మంచి వాతావరణాన్ని ప్రజలు ఆస్వాదించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ లయన్స్ క్లబ్ మెంబర్ దామోదర్ రావు కోటి నాగభూషణం రావు,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# లంచాలకు అలవాటు పడ్డ పరిగి ఫారెస్ట్ ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ కలప లారీలు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 26 పరిగి అసెంబ్లీలో వివిధ మండలాలలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పోలీసు రెవెన్యూ డిపార్ట్మెంట్ కనుసైగలలో జోరుగా అక్రమ కట్టెల దందా పంట పొలాలు వేసుకున్న పొలాల్లో ట్రాక్టర్లు లారీలు తిరగడం వల్ల నాశనమవుతుందన్నట్టు రైతులను నాశనం పట్టిస్తున్న వర్షాలు లేక లబోదిబోమంటున్న రైతన్నలు కట్టెలా కుట్టిపించే బ్రోకర్స్ ఫారెస్ట్ పోలీస్ లంచాలకు అలవాటు పడి లీడర్ల సపోర్టుతో అధిగమిస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేసిన రైతన్నలు పర్మిట్ ఎలాంటి పర్మిట్ లేకుండా ఆన్లైన్ పర్మిషన్ లేకుండా విచ్చలవిడిగా చెలరేగుతున్నారంటూ తెలిపిన వివరాలు

# గురుబసవ పాటదేవూరు ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్,బీదర్ ఎంపీ సాగర్ కాంద్రే కి సన్మానం



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 25 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఆదివారం రోజు 25-08-24 కర్ణాటక బీదర్ జిల్లా బీదర్ పట్టణ లో పార్లమెంట్ సభ్యులు గా గెలుపొందిన సందర్భంగా బాల్కి గురుబసవ పాటదేవూరు ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, బీదర్ ఎంపీ సాగర్ కాంద్రే కి కర్ణాటక ఫారెస్ట్ మంత్రి ఈశ్వర్ కాంద్రే, మున్సిపల్ మంత్రి రహీమ్ ఖాన్ గార్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు

# మెదక్ తై బజార్ విషయంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 25: మెదక్ పట్టణంలో న్యూ మార్కెట్లో మున్సిపాలిటీ వాళ్ల తై బజార్ బహిరంగ వేలం చేస్తామని ప్రకటన తెలియజేశారు. కావున ఎమ్మెల్యేకి విన్నవించుకున్నది ఏమనగా తైబజార్ వేలంపాట చేస్తే ఇష్ట రాజ్యాంగ వసూలు కాంట్రాక్టర్ చేయడం జరుగుతుందని విన్నవించుకున్నాము. కావున మా పట్ల ఆయన దయతలిచి వేలం పట రద్దు చేయించినాడు ఎప్పటిలాగే మునిసిపటి వాళ్ళ చేత వసూలు చేస్తారు. అని చెప్పడం జరిగింది. కావున ఎమ్మెల్యే రోహిత్ కి పాలాభిషేకం చేయడం జరిగింది.బొద్దుల రుక్మిణి కృష్ణ 29 వార్డ్ కౌన్సిలర్ మార్కెట్ వ్యాపారస్తులు తెలిపారు.

# పిట్లం ఆర్య సమాజం అధ్వర్యంలో ఇంటింటా యజ్ఞం



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 25 కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఆర్య సమాజం ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని ఇంటింటా యజ్ఞం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్య సమాజం అధ్యక్షులు పడిగేల విజయ్ కుమార్ తెలిపారు. శ్రావణమాసం 21వ రోజు సందర్భంగా ఆదివారం నాడు పిట్లం మండల కేంద్రానికి చెందిన కుమ్మరి సూరత్ స్వగృహంలో యజ్ఞం నిర్వహించినట్లు పడిగెల విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమ్మరి రాములు, సనపుల మధు, చిలివేరు శ్రీనివాస్, సనాపూల దత్తు, చిట్యాల శ్రీనివాస్, కొండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి వర్ధంతి సభలో పాల్గొన్న జూకల్ ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 25 నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల కృష్ణారెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నేషనల్ అవార్డుకు సెలక్షన్ అయిన నక్క రమేష్ బాబు



తెలంగాణ కెరటం కరాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 26 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు ఎంపికైన నక్క రమేష్ బాబుఈరోజు హైదరాబాద్ లో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ ప్రెసిడెంట్.నల్లా రాధాకృష్ణ సార్ ఆధ్వర్యంలో. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు సెలెక్షన్ కు. వికారాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్. చీ. రమేష్ బాబు. సెలెక్షన్ కావడం జరిగింది...

# ఉపకులాల కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలి.

**– తహసీల్దార్ నుంచే ఎస్సీ ఉప కులాలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి.**

**– మాస్టిన్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల స్వామి.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 25: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీమేరకు వెంటనే ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక ఉపకులాల కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలి. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీమేరకు వెంటనే ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం మోచిని నియమించాలని, అయన ద్వారానే దళితుల్లో అత్యంత వెనుకబడ్డ 57 ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మాస్టిన్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల స్వామి డిమాండ్ చేశారు.ఆదివారం అయన విలేకర్లతో మాట్లాడారు. గత పది సంవత్సరాలకు పైగా దళితుల్లో అత్యంత వెనుకబడ్డ ఎస్సీ ఉపకులాల హక్కుల కోసం మరియు వారి అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఉండాలని అన్ని ఉపకులాలను ఏకంచేసి అనేక ఉద్యమ పోరాటాలు చేసిన ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేవెళ్లలో ఎస్సీ ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు.ఎస్సీ డిక్లరేషన్ ను తప్పకుండా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎస్ సి ఉపకులాల కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు పై వెంటనే స్పష్టత నివ్వాలన్నారు. అలాగే ఎస్ సి ఉప కులాల వారికి ఆర్డిఓ అధికారులు కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారని, తహసీల్దార్ల నుంచే ఎస్సీ ఉప కులాల వారందరికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అధ్యక్షులు బైరి వెంకటేశం మోచిని నియమించాలని, అయన ద్వారానే దళితుల్లో అత్యంత వెనుకబడ్డ 57 ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మాస్టిన్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల స్వామి డిమాండ్ చేశారు.ఆదివారం అయన విలేకర్లతో మాట్లాడారు. గత పది సంవత్సరాలకు పైగా దళితుల్లో అత్యంత వెనుకబడ్డ ఎస్సీ ఉపకులాల హక్కుల కోసం మరియు వారి అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఉండాలని అన్ని ఉపకులాలను ఏకంచేసి అనేక ఉద్యమ పోరాటాలు చేసిన ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేవెళ్లలో ఎస్సీ ఉ పకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు.ఎస్సీ డిక్లరేషన్ ను తప్పకుండా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎస్ సి ఉపకులాల కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు పై వెంటనే స్పష్టత నివ్వాలన్నారు. అలాగే ఎస్ సి ఉప కులాల వారికి ఆర్డిఓ అధికారులు కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారని, తహసీల్దార్ల నుంచే ఎస్సీ ఉప కులాల వారందరికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేడు మెదక్ లో జరిగే కార్మికుల మహాసభను విజయవంతం చేయాలి.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 25: తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మెదక్ జిల్లా నాలుగో విడత మహాసభ ఈనెల 26న మెదక్ లో పాత బస్టాండ్ ఎదురుగా పాత లైబ్రరీ వద్ద నిర్వహించడం జరుగుతుందని ఏఐటీయూసీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్ అన్నారు.ఆయన ఆదివారం రోజు రామాయంపేటలో విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 70 నుంచి 80 వేల మంది కార్మికులు వివిధ గృహ సముదాయాల నిర్మాణంలో కార్మికులుగా నిమగ్నమై ఉన్నారని తెలిపారు. కార్మికులకు కనీసం ప్రభుత్వం కల్పిస్తున్న బీమా సౌకర్యం తప్ప అది కూడా గాయపడితేనే లేదా చనిపోతే నువ్వు ఈ సౌకర్యం వర్తిస్తుందని పేర్కొన్నారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ చట్టాల పరిధిలోకి రాలేకపోయాయని,మౌలిక సదుపాయాల సంక్షేమంలో ప్రభుత్వం విఫలమయ్యాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో మహిళా కార్మికులకు సంక్షేమం అనేది లేదు అసంఘటిత రంగంలో ఉన్న బీడీ కార్మికుల మాదిరిగా వీరు కూడా ప్రత్యక్షత దోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ రంగంలో 54 రకాల కార్మిక వర్కర్లు శ్రమ దోపిడీకి ఉరవుతున్నారని వెల్లడించారు.1996లో భవన నిర్మాణ కార్మికుల చట్టాన్ని రూపొందించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం జరగడం లేదని వాపోయారు.మొదటిది భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి.రెండవది ప్రమాదంలో చనిపోయిన వారికి పది లక్షలు సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలి.మూడవది వెల్ఫేర్ బోర్డు సలహా మండలి కార్మిక సంఘాల ప్రతినిధులను నియమించాలి.నాల్గవది కార్మికుల అడ్డాల మీద మౌలిక సదుపాయాలను కల్పించాలి. ఐదవది కార్మికుల హెల్త్ క్యాంప్ పేరుతో వెల్ఫేర్ బోర్డు డబ్బులు దుబారా ఆపాలి.ఆరవది నిర్మాణ పనుల నుండి సెక్స్ రెగ్యులర్ గా వసూలు చేయాలి.ఏడవది పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించాలి.ఎనిమిదవది సభ్యుల తంబు ఇంప్రెషన్ తొలగించాలని 8 డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.మెదక్ లో జరిగే ఈ మహాసభకు జిల్లాలోని కార్మికులు కర్షకులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా తీజ్ ఉత్సవాలు.

**– గిరిజన సాంప్రదాయానికి ప్రతీకే తీజ్ ఉత్సవాలు.**

**– ఆడిపాడిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్:**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 25): గిరిజనుల సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాలను నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట గిరిజన భవనంలో జరిగిన తీజ్ ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఆదివారం గిరిజన సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. గిరిజనుల పండగ తీజ్ ఉత్సవాలు అచ్చంపేట పట్టణ కేంద్రంలోని గిరిజన భవనంలో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు. కులదేవతకు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయం నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు.

ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బంజార సభ్యులందరికీ తీజ్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తు తరాలకు తమ తీజ్ పండగ ప్రాముఖ్యతను తెలపడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారుపండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తీజ్ పండుగ వేడుకల్లో సాంప్రదాయ గిరిజన దుస్తులతో మహిళలతో కలిసి ఆడి పాడారు. తీజ్ పండుగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజన మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు.

# డేటింగ్ యాప్స్‌లో వలపు వల విసిరే అమ్మాయిల పట్ల అబ్బాయిలు జాగ్రత్తగా ఉండండి

అమ్మాయిల పేరుతో 'హాయ్' అంటూ వల విసిరే డేటింగ్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అబ్బాయిలను తెలంగాణ పోలీసులు హెచ్చరిస్తున్నారు. "డేటింగ్ యాప్స్‌తో అబ్బాయిలకు వలపు వల విసిరి నేరుగా కలుద్దామని ఒప్పించి ముందుగా లోపాయికారీ ఒప్పందం చేసుకున్న క్లబ్/పబ్బుకి తీసుకెళ్లి వేలల్లో బిల్లు వచ్చేలా చేసి మోసం చేసే అమ్మాయిల కనెక్షన్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి." అని తెలంగాణ స్టేట్ పోలీసులు సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు.

## రేకొండలో మృతుని కుటుంబానికి బియ్యము, నగదును అందజేస్తున్న మిత్రబృందం

– మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 25 మండలంలోని రేకొండ గ్రామంలో 1990 -91 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితుడు గోపగోని శ్రీనివాస్ తండ్రి గోపగోని లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబానికి తనతో కలిసి చదువుకున్న స్నేహితులు ఆదివారం రోజున 50 కేజీల బియ్యంతో పాటు నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితులలో ఎవరు కష్టాలలో ఉన్న, వారిని తమకు తోచినంతగా ఆర్థిక సాయం గత పది సంవత్సరాలుగా అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నగదు అందజేసిన వారిలో గోడిశాల శ్రీనివాస్, కల్వల సంపత్ రెడ్డి, పంకెర్ల కుమారస్వామి, దుడ్డేల సుదర్శన్, జూపాక అంజయ్య, కారపూరి వెంకటేశం, పీరల్ల తిరుపతి, గంద్రతి సమ్మయ్య, పెద్ది సమ్మయ్య, దుడ్డేల రాజయ్య, ఏరుకొండ కుమారస్వామి తదితరులున్నారు.

## తీజ్ ఉత్సవాలలో పాల్గొన్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 25): బంజారులు ఘనంగా నిర్వహించే తీజ్ ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాగర్కర్నూల్ జిల్లా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన తీజ్( మొలకల పండుగ) కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి డీజే పాటలకు చిందులేసి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, నాయకులు ఖలీల్, శంకర్ మాదిగ, కొర్ర వంశీనాయక్, లాలునాయక్, రవీందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, వావిళ్ళ తిరుపతి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్ గా ఇందుర్తి వాసి ఐలయ్య

– రవాణా శాఖ మంత్రి పొన్నం ఎండి సజ్జనర్ అభినందనలు. ...

– తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్గ కరీంనగర్ వన్ డిపో ఆర్టీసీ డ్రైవర



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 25 చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామవాసి నామ ఐలయ్య ఎంపిక అయ్యారు ఐలయ్య గత కొన్ని సంవత్సరాలుగా ఆర్టీసీలో ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు చేరుస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిత్యం తన డ్యూటీని సక్రమంగా నిర్వహిస్తూ ఆర్టీసీకి లాభాలు వచ్చేలా డీజిల్ ని సైతం తక్కువ కాలుస్తూ ప్రతి నెల ముందుంటు డిపోలో సైతం ఉత్తమ డ్రైవర్గా పలు అవార్డులను అందుకున్న ఐలయ్యకు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్లలో ఐలయ్య ఎంపిక కావడంతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎండి సజ్జనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు అవార్డును అందుకున్నారు ఐలయ్యను మంత్రి అభినందించారు ఐలయ్య లాగానే రాష్ట్రస్థాయిలో ప్రతి ఒక్కరు అవార్డు అందుకునేలా సంస్థ లాభానికి కృషి చేయాలని ఎండి సజ్జనార్ పిలుపునిచ్చారు రాష్ట్రస్థాయిలో ఉత్తమ డ్రైవర్గా ఇందుర్తి గ్రామ వాసి ఐలయ్య ఎంపిక కావడంతో ఆర్ ఎం డి ఎం తోపాటు డిపోలో పలువురు ఉద్యోగులు లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథరెడ్డి మాజీ జెడ్పిటిసిలు కూన శోభారాణి లెనిన్ అందే స్వామి నాయకులు అందే చిన్నస్వామి పుల్లూరి రాజు చింతపుల అంజయ్య కాంతాల శ్రీనివాస్ రెడ్డి పలువురు హర్షం వ్యక్తం చేశారు.


## ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన హుస్నాబాద్

– మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత



హుస్నాబాద్, ఆగస్టు 25 (తెలంగాణ కెరటం ప్రతినిధి) ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో, జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ ప్రారంభించారు. డాక్టర్ శ్రీధర్ ఎండి ఫిజీషియన్, సివివిఎం హాస్పిటల్ చైర్మన్ కరీంనగర్ సౌజన్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు రక్తపోటు, మధుమేహం తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాల వికాస వాటర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేడం లింగమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజు, బాలవికాస ప్రతినిధులు పిల్లి జ్యోతి, అలుమల్ల నిర్మల, తాళ్లపాక శ్రీమతి, డాక్టర్ సువన, ల్యాబ్ టెక్నీషియన్ విజయ్, ఆసుపత్రి నిర్వాహకులు శ్రీధర్ రెడ్డి, మెడికల్, ఫార్మసీ శిబిరం నర్సింగ్ స్టాఫ్ నితీష్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల బంగారు మైసమ్మ బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముదిరాజ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 26 జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇన్స్పెక్షన్ బంగ్లా ఆర్ & బి గెస్ హౌస్ దగ్గర వున్న జడ్చర్ల బంగారు మైసమ్మ బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే గౌ శ్రీ ఎర్ర శేఖర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం బంగారు మైసమ్మ బోనాల ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు,...

## భారతదేశ వీరత్వాన్ని చాటి చెప్పిన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 26 మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ లి"వడ్ల నందు" ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి , మోమిన్ పెట్ బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సంగారెడ్డి ,మోమిన్ పేట్ట్ మండల మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీ లు శరణారెడ్డి, భారీ సంఖ్యలో గ్రామ యువజన సంఘం యువకులు ,బీజేపీ యువ మోర్చా నాయకులు ఆశిరెడ్డి ,మాజీ బీజేపీ మండల అధ్యక్షులు బుజంగా రెడ్డి ,విగ్రహనికి స్థల దాత రామచంద్ర రెడ్డి ,వెంకట్ రెడ్డి ,గ్రామ యువ సింహాలు ,గ్రామ పెద్దలు ,గ్రామ ప్రజలు ,ఉద్యోగస్తులు ,వ్యాపార వేత్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## తిమ్మా నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించిన శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు








తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 25 కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మా నగర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం నాడు శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి నారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పిల్లలు వేసిన చిన్ని కృష్ణుని వేషాధారణ మరియు గోపికల వేషాధారణ విద్యార్థులను మరియు తల్లిదండ్రులను అలరింపజేశాయి. చక్కని వేషాధారణతో పిల్లలు చేసిన నృత్యాలను తల్లిదండ్రులు తిలకించి సంతోషం వ్యక్తపరిచారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిజ, నవనీత, విజయలక్ష్మి, భవ్య, జ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టి ఆర్ ఆర్ మరియు బిఎంఆర్ ఆఫీస్ వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 26 చౌడపూర్ మండల్ కొత్తపల్లి గ్రామంలో వివిధ విభాగాల్లో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో భాగంగా ఈరోజు టి ఆర్ ఆర్ మరియు బిఎంఆర్ ఆఫీసులో సమావేశమై ఆన్లైన్ ఎన్నికల విధివిధానాల గురించి,కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం గురించి అదేవిధంగా కొత్తపల్లి గ్రామ సమస్యల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, జగన్, రాము,ఎడ్ల మన్యం,జంబుల రఘు, పెంటల చెన్నయ్య, కర్నే రామయ్య, కర్నేశ్రీను, పాండు,రామచంద్రయ్య, సతీష్,నరేందర్ మరియు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు...

## వర్ధంతిలో పాల్గొని తిరుపతయ్యకు మనోధైర్యం చెప్పిన కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 26 చౌడాపూర్ మండల్ లింగాన్నాపల్లి గ్రామంలో యువ నాయకుడు మడిగా తిరుపతయ్య కుమారుని వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జంబుల నర్సింలు, కొత్తపల్లి రఘు, మడిగా హన్మంతు, మడిగా రమేష్ మరియు నరేందర్తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా ఉపాధ్యక్షుడిగా పెసరు శ్రీనివాస్

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 25 తెలంగాణ ప్రగతి మత్స్య కార్మిక సేవ సమితి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన పెసరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వారికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## రాడార్ స్టేషన్ నిర్మాణాన్ని పునరాలోచించాలి

– కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతుకు అమలు చేయాలి

– ధరణి సమస్యలు పరిష్కరించాలి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిది 26 ఐకమ్నాతీయఅధ్యక్షులు వేముల పల్లివెంకట్రామయ్య వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ముద్ద వీర మల్లప్ప కన్వెన్షన్ హాల్లో అఖిల భారత రైతు కూలి సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది సందర్భంగాఏఐకేఎంఎస్జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వికోటేశ్వరరావుమండలవెంకన్న మాట్లాడుతూ వికారాబాద్జిల్లాలోనే వీఆర్డర్ళేషన్నిర్మాణంకోసం 12 లక్షల చెట్ల కొట్టివేతను ఉపసంహరించుకోవాలి అడవులను రక్షించాలిప్రకృతిని కాపాడు కోవాలి నిరుపయోగమైనటువంటి అనేక భూములు దేశంలో ఉన్నాయి అలాంటి చోట రాడ్డా స్టేషన్ ఏర్పాటు కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కొరకు ప్రభుత్వం కృషి చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలోప్రకటించినటువటి రెండులక్షలరైతురుణమాఫీనిఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షలరుణమాఫీ అమలు చేయాలిరైతుల పాలిట శాపంగా మారిన ధరణి సమస్యలను పరిష్కరించాలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి సమస్య

## వాస్తు, జ్యోతిష్య, ఆయుర్వేదంలో స్వర్ణనంది డాక్టరేట్ అవార్డు



దుబ్బాక:ఆగస్టు25,(తెలంగాణ కెరటం) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో శ్రీ భక్త ఆంజనేయ దేవాలయ అర్చకులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆయుర్వేద ప్రముఖులు అయిన వరయోగుల వెంకటేశ్వర స్వామి కి తెలుగు సంస్కృతి సాహితి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్ణనంది మరియు డాక్టరేట్ అవార్డును తీసుకోవడం జరిగింది. తమిళనాడు కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మరియు ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన వారిలో వాస్తు జ్యోతిష్య ఆయుర్వేద రంగంలో స్వయంకృషితో ఎదిగి ఎంతో ప్రజ్ఞ సంపాదించి ఎంతోమందికి సేవలు చేసినందుకు గాను రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్ణ నంది అవార్డుతో పాటు డాక్టరేట్ ను ఇవ్వడం జరిగింది.

## ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ ముదిరాజ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 26 పరిగి ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభించిన పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ తెరాస సీనియర్ నాయకులు శ్రీనివాస్ సీనియర్ క్రీడాకారులు కృష్ణమూర్తి పరమటి రఘు క్రాంతి శ్రీకాంత్ వెంకట్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు...

## వాహనాదారులు హెల్మెట్, నెంబర్ ప్లేట్ తప్పనిసరి కలిగి ఉండాలి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 25 : నిజామాబాద్ జిల్లావెూర్తాడ్ మండలంలోని దొన్కల్ గ్రామ ప్రజలతో మోర్తాడ్ మండల ఎస్సై భూపల్లి విక్రం ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ ప్రజలను, వాహనదారులను ఉద్దేశించి ఎస్సై భూపల్లి విక్రం ట్రాఫిక్ నిబంధనలపై ఆదివారం రోజున సాయంత్రం అవగాహన కల్పించారు. ప్రతి వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్, వాహనానికి నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని, లేనియెడల ఎలాంటి వాహనము నడిపిన జరిమాన కు, ప్రమాదాలకు గురికా వద్దని నూతన మోర్తాడ్ మండల ఎస్సై భూపల్లి విక్రమ్, దోన్కల్ గ్రామ ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు.

## తిమ్మకపల్లి గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం





తెలంగాణ కెరటం : రాయపోల్ ప్రతినిధి :ఆగస్టు25 రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దీంతో దోమలు అధికం కావడంతో గ్రామస్తులు జ్వరాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు స్వీకరించాల్సిన పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో పాటు మురికి కాలువలు. రోడ్ల వెంట చిత్తాచెదారం పేరుకుపోవడంతో తరచూ రోగాల బారిన పడుతున్నామని. సంబంధిత శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవరించడంతో ఈ దుస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని. కుక్కల బెడద తీవ్రంగా ఉందని. ప్రధాన రహదారి చినుకు పడితే చిత్తడిగా మారుతుందని గ్రామస్తులు అధికారులు తీరిపై మండిపడుతున్నారు. ముగి కాలువలు శుభ్రం చేయకపోవడంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో పాటు విధులని అపరిశుభ్రంగా మారిపోతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించి తిమ్మక్కపల్లిలో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ పనులను వేగవంతంగా పూర్తి చేసి వీధులనూ శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కర్మ.. యోగం.. అంటే ఏమిటో తెలుసా..?

కర్మ' అంటే వృత్తి ధర్మం.. 'యోగం' అంటే భగవంతునితో సంయోగం.. ప్రాపంచిక ధర్మాలను నిర్వర్తిస్తూ భగవంతుడిపైనే మనసు నిలిపేవాడు కర్మయోగి. అలాంటివాడు ఏ పని చేస్తున్నా కర్మబంధాలు అంటవు. ఎవరు చేసే కర్మ.. వాళ్లు వేయాలి.

ప్రతి వ్యక్తికీ కొన్ని తప్పనిసరి కర్మలుంటాయి. వాటినే నియతకర్మలన్నాడు పరమాత్మ, నియతకర్మలను ఈశ్వరార్పణం చేసి కొనసాగిస్తే ఎలాంటి మానసిక ఒత్తిడులూ దరిచేరవు.

# కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పెన్షన్ గ్యారంటీ

అంతకు ముందు చందాతో సంబంధం లేకుండా వేతనంలో 50శాతం వరకూ పెన్షన్ వచ్చేది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ యూపీఎస్ విధానానికి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత వివరాలను కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ౖ ఎన్పీఎస్ చందాదారులంతా యూపీఎస్లోకి మారవచ్చు. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి (2025 ఏప్రిల్ 1 నుంచి) యూపీఎస్ అమల్లోకి వస్తుంది. ౖ 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యూపీఎస్తో ప్రయోజనం చేకూరుతుందని, రాష్ట్ర ప్రభుత్వాలూ ఇందులో చేరాలని భావిస్తే 30 లక్షల మందికి లాభం కలుగుతుందని మంత్రి తెలిపారు. ఇదీ యూపీఎస్.. ౖ 50%.. పదవీ విరమణకు ముందు 12 నెలల్లో అందుకున్న మూల వేతన (బేసిక్) సగటులో సగం పెన్షన్గా అందుతుంది. 25 ఏళ్లు.. సగం పెన్షన్ అందుకోవాలంటే ఉండాల్సిన కనీస సర్వీసు, 60%.. పెన్షన్దారు మరణించాక వారి భాగస్వామికి పెన్షన్లో అందే శాతం. రూ.10,000.. ఉద్యోగికి అందించే కనీస పెన్షన్. ౖ 10 ఏళ్లు.. పెన్షన్కు అర్హత సాధించాలంటే కావాల్సిన కనీస సర్వీసు. ఇతర ప్రయోజనాలు ౖ ద్రవ్యోల్బణ సూచీ లెక్క ఇదీ.. గ్యారంటీ పెన్షన్, గ్యారంటీ కుటుంబ పెన్షన్, గ్యారంటీ కనీస పెన్షన్కు కరవు పరిహారాన్ని (డియర్నెస్ రిలీఫ్- డీఆర్) పారిశ్రామిక కార్మికులకు వర్తింపజేసే అఖిల భారత వినియోగ ధరల సూచీ (ఏఐసీపీఐ-ఐడబ్ల్యు) ఆధారంగా నిర్ణయిస్తారు. 10వ వంతు: గ్రాట్యుటీకి అదనంగా పదవీ విరమణ చేసిన రోజున ఏక మొత్తం చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఇతర ప్రయోజనాలు ౖ 10వ వంతు: గ్రాట్యుటీకి అదనంగా పదవీ విరమణ చేసిన రోజున ఏక మొత్తం చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఇది నెల వేతన మొత్తంలో (వేతనం ం డీఏ) 10వ వంతును లెక్కగట్టి చెల్లిస్తారు. దీనికి ప్రతి 6 నెలల సర్వీసును ఒక యూనిట్గా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ చెల్లింపునకు, పెన్షన్కు ఎటువంటి సంబంధం లేదు. దీనివల్ల పెన్షన్ తగ్గదు. కొత్తగా భారం పడదు ౖ ఉద్యోగులు కొత్తగా తీసుకొస్తున్న యూపీఎస్ ను ఎంచుకుంటే అదనపు భారం పడదు. ప్రస్తుతమున్న 10 శాతం చందానే చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ వాటా 14.5 శాతం నుంచి 18శాతానికి పెరుగుతుంది..ౖ ఇప్పటికే పదవీ విరమణ చేసిన వారికి యూపీఎస్ బకాయిలను చెల్లించడానికి రూ.800 కోట్లు అదనంగా ఖర్చవుతుంది. తన వాటా పెంపు ద్వారా ప్రభుత్వం అదనంగా రూ.6,250 కోట్లను భరించాల్సి ఉంటుంది.ౖ రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో చేరితే అదనపు భారాన్ని అవే భరించాల్సి ఉంటుంది. సోమనాథన్ సిఫార్సులతోనే.. భాగస్వామ్య పెన్షన్ విధానంపై ఉద్యోగుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో గత ఏడాది కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా నియమితులైన టీవీ సోమనాథన్ నేతృత్వంలో ఒక కమిటీని ఆర్థికశాఖ ఏర్పాటు చేసింది. ఎన్పీఎస్లో చేయాల్సిన మార్పులపై సమీక్ష జరిపి సిఫార్సులు చేయాల్సిందిగా సూచించింది. మరోవైపు భాజపాయేతర పార్టీల పాలిత రాష్ట్రాల్లో భాగస్వామ్య పెన్షన్ విధానాన్ని ఎత్తేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమల్లోకి తెచ్చారు. ఈ నేపథ్యంలో అధ్యయనం జరిపిన సోమనాథన్ కమిటీ పలు సిఫార్సులు చేసింది.

యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుందని టీవీ సోమనాథన్ తెలిపారు. ఇది ఇప్పటికే పదవీ విరమణ చేసిన, 2025 మార్చి 31వ తేదీ నాటికి పదవీ విరమణ చేయబోయే ఉద్యోగులకు వర్తిస్తుందని వెల్లడించారు. ఇప్పటికే పదవీ విరమణ చేసిన వారికి బకాయిలతో సహా చెల్లిస్తామని వివరించారు. బయో ఈటీ... బయో టెక్నాలజీ రంగంలో అభివృద్ధి దిశగా పయనించేందుకు వీలుగా తీసుకొచ్చిన బయో ఈని (ఆర్థిక, పర్యావరణ, ఉద్యోగ కల్పన కోసం బయో టెక్నాలజీ) విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బయో టెక్నాలజీ రంగంలో పరిశోధన, అభివృద్ధికి ఈ విధానం. దోహదపడనుందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. విజ్ఞాన ధార, సైన్స్ అండ్ టెక్నాలజీ సామర్థ్యాలను పెంచుకోవడం, పరిశోధన, ఆవిష్కరణ, టెక్నాలజీ అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రస్తుతమున్న 3 పథకాలను కలిపి విజ్ఞాన ధార పేరుతో తీసుకొస్తున్న కొత్త పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు, పరిశ్రమలు, స్టార్టప్లకు సంబంధించిన అన్ని స్థాయిల ఆవిష్కరణలను ప్రోత్సహించడం సాధ్యమవుతుందని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం (2021-22. 2025-26) కాలంలో విజ్ఞాన దారకు రూ.10,579 కోట్లను కేటాయించనున్నామని తెలిపారు.

# పేద, మధ్యతరగతి వర్గాలకు భూమి ఎందుకు దక్కడం లేదు?

కానీ.. తల్లిలా భావిస్తున్న భూమికి సగటు పేద, మధ్య తరగతి ప్రజలు క్రమంగా దూరం అవుతున్నారు. పాలకులు అమలు చేస్తున్న సరళీకృత విధానాలు పేదల కొంప ముంచుతున్నాయి. ఫలితంగా భూమి వ్యాపార వస్తువైంది పెట్టుబడులు పెడుతున్నామని చెపుతున్న కంపెనీలు భారీ ఎత్తున పేదల నుంచి అయిన కాడికి దండుకుంటున్నాయి. ఒక్కో కంపెనీ వేల ఎకరాల భూములను ఇప్పటికే తెలంగాణలో కొనుగోలు చేశాయి. క్రమంగా తెలంగాణ ప్రజల చేతుల నుంచి భూములు చే జారుతున్నాయి. అధిక ధరల ఆశ హైదరాబాద్ చుట్టూ 100 కిలోమీటర్ల మేరకు వేల ఎకరాల వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లుగా మార్చారు. ముఖ్యంగా బెంగళూరు, ముంబై, శ్రీశైలం, వరంగల్, విజయవాడ హైవేలకు ఆనుకొని ఉన్న భూములు దాదాపు 70 శాతానికి పైగా వెంచర్లుగా మారాయి. ఇవి కాకుండా అనేక మల్టీ నేషనల్ కంపెనీలు రాష్ట్రంలో వేలాది ఎకరాల భూములు కొనుగోలు చేశాయి. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన పెట్టుబడిదారులు ఇక్కడ కంపెనీల పేరుతో అడ్డగోలుగా భూముల కొనుగోళ్లు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భూముల కొనుగోళ్లపై గతంలో ఉన్న నిబంధనలు ఎత్తివేయడంతో ఎక్కువ శాతం పరాధీనం అయ్యాయి. సహజంగా తెలంగాణ భూములు మెట్ట ప్రాంతంలో ఉంటాయి. ఎక్కువగా వర్షాధారపు పంటలపైనే రైతులు ఆధారపడే వారు. పండించిన పంటలు రైతన్నల అవసరాలను తీర్చలేక పోతున్నాయి. దీంతో వివిధ కంపెనీలు ఈ మెట్ట భూములకు ఎక్కువ రేట్లు పెట్టి కొనుగోళ్లు చేస్తుండడంతో అధికంగా డబ్బులు వస్తున్నాయని తెగనమ్ముకుంటున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఆయా కంపెనీలు ఆ తరువాత గజం భూమిని వేలల్లో రేటు నిర్ణయించి అమ్ముకొని అధిక లాభాలు దండుకుంటున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని రావిర్యాల గ్రామంలోని 75 శాతం భూమిలో వెంచర్లు, విల్లాలు, వచ్చాయని, కేవలం 25 శాతం భూమిలో మాత్రమే వ్యవసాయం జరుగుతుందని ఈ గ్రామానికి చెందిన అశ్వథరెడ్డి అన్నారు. అర్బనైజేషన్ పేరుతో వెంచర్లు, పెద్ద పెద్ద ల్యాండ్ పార్సిళ్లుగా భూమి ఎప్పుడో చేతులు మారిందని చెపుతున్నారు. రేటు పెరుగుతుందన్న సంతోషమే కానీ.. భూముల రేట్లు లక్షలు, కోట్లలో ఉందని సంతోషపడుతున్న పాలకులు, తెలంగాణ ప్రజల చేతుల్లో నుంచి భూమి వెళ్లిపోతుందన్న వాస్తవాన్ని గుర్తించ నిరాకరిస్తున్నారు. బీఆరెస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణలో ఉన్న భూముల రేట్లు ఆంధ్రాలో లేవని చెప్పారు. కానీ అదే ఆంధ్రాలో భూములు రైతుల చేతుల్లో ఉన్నాయి. రెండు పంటలు పండిస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారు. అదే తెలంగాణ ప్రజలు భూములు అమ్ముకొని వచ్చిన సొమ్ముతో అమ్ముకున్న భూముల్లో వెలిసిన వెంచర్లలో ఆ డబ్బులన్నీ పెట్టి ప్లాటు కొనుక్కొని ఉంటున్నారు.

ఇలా ఎకరాల భూమి ఉన్న రైతులు గజాల భూమిలోకి మారుతున్నాడు. తెలంగాణలో భూముల ధరలు పెరిగాయని సంతోష పడుతారా? లేక భూమి లేకుండా పోతుందని బాధపడుతారా? అని నరసింహారెడ్డి అనే ఒక భూ యజమాని తన బాధను వ్యక్తం చేశాడు. అధిక ధరల ఆశకు చిన్న రైతులే మొదట బలవుతున్నారు. ఆర్థిక అవసరాలు ఎక్కువగా ఉన్న చిన్నపాటి రైతులు తమ భూమి అమ్మితే కనీసం కోటి రూపాయల పైన వస్తుందన్న ఆశతో అమ్ముకొని అవసరుల తీర్చుకుంటున్నాడు. ఆ తరువాత భూమి లేక, ఉపాధి లేక తీవ్ర ఆవేదన చెందుతున్నాడు. తెలంగాణ లో భూములు కొనాలకుంటే గతంలో తెలంగాణ బోర్డు అనుమతి తీసుకోవాల్సి ఉండేది. కానీ కాలక్రమేణా బోర్డు లేకుండా చేశారు. అలాగే పీవీ నరసింహారావు ముఖ్యమంత్రి ఉన్న సమయంలో అందరికీ భూములు ఉండాలన్న ఉద్దేశంతో సీలింగ్ చట్టం తీసుకువచ్చారు. పట్టణాల్లో 11 వందల గజాల వరకు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూమి 54 ఎకరాల వరకు పరిమితం చేశారు. వందల ఎకరాల భూ స్వాముల భూములను స్వాధీనం చేసుకొని సీలింగ్ భూములను పేదలకు పంచారు. ఇలా రాష్ట్రంలో దాదాపు 25 లక్షల ఎకరాల భూమిని పేదలకు, దళితులకు అసైన్ చేశారు. కాల క్రమేణా సీలింగ్ చట్టం లక్ష్యం నీరుకారి పోతున్నది. పట్టణాలలో భవన నిర్మాణాలు పెంచాలనే పేరిట, కార్పొరేట్ కంపెనీలు పెద్ద పెద్ద కాంప్లెక్సులు నిర్మించడానికి అవకాశం కల్పిస్తున్నామనే పేరిట అర్బన్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. గతంలో అర్బన్ సీలింగ్ చట్టం వల్ల అనేక భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించింది. హౌసింగ్ బోర్డుకు స్థలాలు బదిలీ చేసి మధ్యతరగతి ప్రజలకు ఇండ్లు నిర్మించి తక్కువ ధరకు విక్రయించింది. ఇలా అనేక చోట్ల హౌసింగ్ బోర్డు కాలనీలు వెలిశాయి కూడా. కానీ సీలింగ్ చట్టాన్ని ఎత్తి వేయడంతో పట్టణ ప్రాంతంలో ఉన్న వందల ఎకరాల భూములు కార్పొరేట్ రియల్ ఎస్టేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లాయి. బడా బాబులు ఆయా భూముల్లో అడ్డగోలుగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అయితే నగరంలో చాలా మంది ప్రజలకు కనీసం 70 గజాల ఇంటి స్థలం కూడా లేదన్నది వాస్తవం. అనేక మంది అద్దె ఇళ్లలోనే తమ జీవితాలను వెళ్లదీస్తున్నారు. మహానగరానికి అనుకొని ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలిస్తే వందల ఎకరాల భూములు ఇప్పటికే రియల్ ఎస్టేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లాయి. రైతుల చేతుల్లో భూమి లేకుండా పోయింది. ఏదో ఒకరిద్దరు పెద్ద రైతులు మినహాయించి చిన్న, సన్న కారు రైతుల నుంచి భూములు చేజారాయి. వ్యవసాయ భూములకు అమలులో ఉన్న సీలింగ్ చట్టం నిర్వీర్యమైంది. దీనిని పకడ్బందీగా అమలు చేయాలన్న ఆలోచనలో సర్కారు పెద్దలు లేనట్లు కనిపిస్తోంది. పార్టీ ఏదైనా సర్కారులో ఉన్న వారంతా క్రమంగా ఈ చట్టాన్ని నీరు కారుస్తున్న తీరే కనిపిస్తోంది. వ్యక్తుల పేర్లతో వ్యవసాయ భూముల కొనుగోలుకు సీలింగ్ ఉండటంతో కంపెనీలు, ఫర్మ్ పేరుతో వందల ఎకరాల భూములు కొనేస్తున్నారు. కంపెనీల పేరుతో కొనే భూములకు సీలింగ్ చట్టం వర్తించక పోవడంతో అనేక మంది కంపెనీలు రిజిస్టర్ చేసుకొని వందలు, వేల ఎకరాల భూములు కొనుగోలు చేయడం గమనార్హం. జనాభా పెరుగుతుంది కానీ భూమి పెరుగదు.. దీంతో రోజు రోజుకు భూమిని లేని వారి సంఖ్య పెరుగుతున్నది. అలాగే కంపెనీల పేరుతో నయా భూస్వాములు తెలంగాణలో జొరబడ్డారు. ఇలా వందల ఎకరాలు కొన్న బడా బాబులు వెంచర్లు చేయడం, ఫామ్ హౌజ్ లు నిర్మించుకోవడం లాంటివి చేస్తున్నారు. మరి కొంత మంది వ్యవసాయ భూములను అలాగే బీళ్లు పెడుతున్నారు. ఫలితంగా కూరగాయలు, ఇతర ధాన్యాలు పండించడం తగ్గుతోంది. వీటిని ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు చేయడంతో కూరగాయలు, ఇతర నిత్యావసరాల సరుకులను అధిక ధరలకు వినియోగదారులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. మరోవైపు తమకున్న కొద్ది పాటి భూమిని అమ్ముకున్న పేద రైతులు తిరిగి కూలీలుగా మారుతున్న విచిత్ర పరిస్థితి తెలంగాణలో ఏర్పడుతున్నదని యాదయ్య అనే పేద రైతు ఆవేదన వ్యక్తం చేశాడు

# స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులతో పవన్ భేటీ..

ఆదివారం సాయంత్రం రష్యాకు చెందిన వ్యోమగామిసెర్గి కోర్సకొవ్, స్పేస్ కిడ్జ్ ఇండియా సంస్థ ప్రతినిధులు పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని పవన్ కళ్యాణ్ నివాసంలో జరిగిన ఈ భేటీలో.. వాళ్లు చేసిన పరిశోధనలు, తయారు చేసిన శాటిలైట్ల గురించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వివరించారు. అలాగే ఇటీవల తయారుచేసిన అతి చిన్న శాటిలైట్ డిస్ప్లయర్‌ను చూపించి దాని పనితనం గురించి వివరించారు. మరోవైపు ఈ భేటీ సందర్భంగా ఏపీలో స్పేస్ పార్క్ ఏర్పాటు ప్రస్తావన వచ్చింది. అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలంటే రాష్ట్రంలో స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలని స్పేస్ కిడ్జ్ ఇండియా వ్యవస్థాపకురాలు, సీఈవో కేశన్ కోరారు. ప్రస్తుతం స్పేస్ పార్క్ నాసాలో మాత్రమే ఉందని.. మన దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. స్పేస్ పార్కును ఏపీలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అంతరిక్ష రంగంపై మరింత అవగాహన పెంచవచ్చని అన్నారు. దీనికి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. అంతరిక్ష పరిశోధన ఫలాలను సక్రమంగా వినియోగించుకుంటే దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించడం అవసరమని చెప్పారు. శాస్త్రవేత్తలుగా మారేందుకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.మరోవైపు భేటీ సందర్భంగా రష్యన్ వ్యోమగామి సెర్గి కోర్సకొవ్‌ను పవన్ కళ్యాణ్ సత్కరించారు. అతనికి చంద్రయాన్ -3 రాకెట్ నమూనాను బహుకరించారు. మరోవైపు ఆరు నెలల పాటు అంతరిక్షంలో ఉన్న సెర్గి కోర్సకోవ్.. అక్కడి విశేషాలను పవన్ కళ్యాణ్‌కు వివరించారు. అంతకాలం ఎలా ఉన్నాననే దానిపైనా..



అక్కడి పరిశోధనల గురించి పవన్ కళ్యాణ్‌కు చెప్పారు. అనంతరం సెర్గి కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన రష్యన్ వంటకాలను ఆయనకు రుచి చూపించారు. ఈ సమావేశంలో స్పేస్ కిడ్జ్ ఇండియా ప్రతినిధులు సభ్యులు యజ్ఞసాయి, ఎస్.బి. అర్జునర్, సాయి తన్య తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడికి తలొగ్గేదే లేదు..

చెరువుల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత భవిష్యత్ తరాల కోసం చేపట్టాం. అక్రమ నిర్మాణాలు వదిలేస్తే నేను ప్రజాప్రతినిధిగా విఫలమైనట్టే. అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు అందరూ సహకరించాలి. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా చెరువుల్లో అక్రమ నిర్మాణాలను వదిలేది లేదు. ఆక్రమణదారుల చెర నుంచి చెరువులకు విముక్తి కలిగిస్తాం. రాజకీయం కోసమో.. నాయకులపై కక్ష కోసం కూల్చివేతలు చేయడం లేదు. చెరువుల ఆక్రమణదారుల్లో ప్రభుత్వాలను ప్రభావితం చేసేవారు కూడా ఉన్నారు. ప్రత్యక్షంగా ప్రభుత్వంలో భాగస్వాములైన వారు కూడా ఉండవచ్చు. సమాజాన్ని ప్రభావితం చేసేవారు ఉండొచ్చు. కానీ, నేను ఎవరినీ పట్టించుకోను. హైడ్రా తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతుంది. భవిష్యత్ తరాలకు ప్రకృతిని అందించాలి' అని ఆయన అన్నారు.

## ఏపీలో రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు

కాగా, అంతర్వేది నుంచి పెరుమల్లపురం, కృష్ణా తీరంలో నాచుగుంట నుంచి పెద్ద గొల్లపాలెం వరకు అతివేగంగా అలలు వస్తాయని వాతావరణ శాఖా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే, నెల్లూరు తీరంలో కోరమాండల్ నుంచి వట్టూరుపాలెం వరకు పశ్చిమ గోదావరి తీర ప్రాంతం అంతటా అతివేగంతో అలలు వస్తాయని ఐఎండి పేర్కొంది. ఈ క్రమంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ అధికారులు సూచనలు చేశారు.

# పాకిస్థాన్ జట్టుకు అవమానం...

బంగ్లాదేశ్ క్రికెట్ టీమ్ సరికొత్త చరిత్ర లిఖించింది. పాకిస్థాన్‌ను వారి సొంత గడ్డపైనే మట్టికరిపించి పెను సంచలనాన్ని నమోదు చేసింది. ఆదివారం ముగిసిన రావల్పిండి టెస్టు మ్యాచ్‌లో ఏకంగా 10 వికెట్ల తేడాతో గెలిచి పాకిస్థాన్‌పై తొలి టెస్ట్ విజయాన్ని అందుకుంది. మాజీ కెప్టెన్ ముష్ఫికర్ రహీమ్ ఏకంగా 8 గంటలపాటు క్రీజులో నిలిచి పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్ తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు 191 పరుగులు సాధించడం ఈ విజయానికి బాటలు వేసింది. నిజానికి తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 448 పరుగులు చేసిన పాకిస్థాన్.. ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ బ్యాటర్లను తక్కువ అంచనా వేసి డిక్లేర్ నిర్ణయం తీసుకున్న పాక్‌కు బిగ్ షాక్ తగిలింది. బంగ్లా తొలి ఇన్నింగ్స్ లో 565 పరుగులకు ఆలౌట్ కావడంతో తొలి ఇన్నింగ్స్‌లో 117 పరుగుల కీలక ఆధిక్యం లభించింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ అనూహ్యంగా 146 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో 30 పరుగుల విజయ లక్ష్యాన్ని ఒక్క వికెట్ కూడా చేజార్చుకోకుండా బంగ్లాదేశ్ ఓపెనర్లు ఛేదించారు. దీంతో బంగ్లాదేశ్ చరిత్రాత్మక విజయాన్ని సాధించినట్లైంది. 191 పరుగులతో రాణించిన బంగ్లాదేశ్ బ్యాటర్ ముష్ఫీకర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. అదరగొట్టి ముష్ఫికర్... 191 పరుగుల భారీ ఇన్నింగ్స్‌తో విదేశీ గడ్డపై బంగ్లాదేశ్ తరపున అత్యధిక టెస్టు సెంచరీలు (5) సాధించిన బ్యాటర్‌గా, విదేశీ గడ్డపై అత్యధిక టెస్టు పరుగులు సాధించిన బంగ్లా బ్యాటర్‌గా ముష్ఫీకర్ రహీమ్ నిలిచాడు. బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 341 బంతులు ఎదుర్కొన్న అతడు 22 ఫోర్లు బాదాడు. కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. వికెట్ కీపర్-బ్యాటర్ లిట్టన్ దాస్‌తో 114 పరుగులు, మెహిదీతో కలిసి ఏడవ వికెట్‌కు 196 పరుగుల భాగస్వామ్యాలను ముష్ఫికర్ నెలకొల్పాడు. స్వదేశంలో బంగ్లాదేశ్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోవడం అవమానకరమంటూ ఆ దేశ క్రికెట్ ఫ్యాన్స్ విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు హింసాత్మక అల్లర్ల నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న బంగ్లాదేశ్ వాసులకు ఈ విజయం కాస్త ఉపశమనం కల్పించనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల కోసం ఘనంగా ఏర్పాట్లు..

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకూ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఈవో శ్యామలరావు సమీక్షించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, పురటాసి మాసం కూడా వస్తున్నందువల్ల భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉందని టీటీడీ ఈవో అభిప్రాయపడ్డారు. అన్నివిభాగాల అధికారులు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అక్టోబరు 4న ధ్వజారోహణం నిర్వహిస్తామని.. అదే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, అలాగే రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. గరుడ వాహనసేవ మాత్రం సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమవుతుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో పలు ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. బ్రహ్మోత్సవాల కోసం సుమారు ఏడు లక్షల లడ్డూల బఫర్ స్టాక్ ఉంచారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కామన్ కమాండ్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షించనున్నారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు, వాహనసేవలు వీక్షించేందుకు మాడ వీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు కాటేజి దాతలకు గదుల కేటాయింపు ఉండదని టీటీడీ ఈవో తెలిపారు. అలాగే తిరుమలలో గదులు లభించని భక్తులు తిరుపతిలో బస చేయాలని కోరారు. ఇక బ్రహ్మోత్సవాల కోసం 4,000 మంది శ్రీవారి సేవకులు, తిరుమలలోని అన్ని విభాగాల్లో భక్తులకు సేవలందించనున్నారు. ఇక అక్టోబరు 8న గరుడసేవ సందర్భంగా ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనాల రాకపోకలను టీటీడీ రద్దు చేసింది. అలిపిరి పాత చెక్‌పోస్టు, శ్రీవారిమెట్టు వద్ద ద్విచక్రవాహనాల పార్కింగ్ ఏర్పాట్లుచేస్తున్నారు. మరోవైపు శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా టీటీడీ వైద్య విభాగం ఆధ్వర్యంలో నూతనంగా 8 ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే తిరుమల, తిరుపతిలో ఆరు డిస్పెన్సరీలు నడుస్తున్నాయి. వీటి ద్వారా భక్తులకు, ఉద్యోగులకు, స్థానికులకు వైద్య సేవలు అందిస్తున్నారు. వీటితో పాటుగా అదనంగా తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో రెండు,రాంబగీచ అతిథి గృహాలు, తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రము, శిలా తోరణం, బాట గంగమ్మ ఆలయము, పాపానాశనం, 7వ మైలు వద్ద ప్రథమ చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

## మాజీ ఎమ్మెల్యే మృతిపై షర్మిల దిగ్భ్రాంతి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎర్రగొండపాలెం, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజ్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. డేవిడ్ రాజ్ మరణం ఆయన కుటుంబానికి, కాంగ్రెస్‌కి తీరని లోటని షర్మిల ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.



Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net